# సందేశం

ఓటర్ల జాబితాలో నూరు శాతం ఫోటోలు మరియు ఓటరు గుర్తింపు కార్డులు సాధించి, దేశం మొత్తంలో పూర్తి ఫోటో ఓటర్ల జాబితా / ఓటరు గుర్తింపు కార్డులు కలిగిన రాష్ట్రముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టిన, 65,273 బూత్ స్థాయి అధికారులు, 1175 సహాయ ఓటర్ల నమోదు అధికారులు, 294 ఓటర్ల నమోదు అధికారులు మరియు 23 జిల్లా ఎన్నికల అధికారులను ఈ సంధర్భంగా అభినందిస్తున్నాను. ఈ మహత్తరమైన సందర్భంలో ప్రజల నుంచి నూతన నమోదు, సవరణల కొరకు మనకు అందిన ఫారం 6, 8 మరియు 8ఎ దరఖాస్తులను ఒక నెలలోపు పరిష్కరించి నూతన ఓటరు గుర్తింపు కార్డులను వారి యింటివద్దనే అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మనం అంకితమవుదాం.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరు 25.01.2012 నాడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగు కేంద్రం వద్ద లేదా www.ceoandhra.nic.in వెబ్‌సైట్‌లో ఉంచబడిన ఓటర్ల జాబితాలో తమ పేర్లు నమోదైనది లేనిది సరిచూసుకొని, ఏవైనా సవరణలు, అభ్యంతరాలు వున్నచో సంబందిత ఫారంలో బూత్ స్థాయి అధికారికి లేదా ఆన్‌లైన్ (ఇ-రిజిస్ట్రేషన్) ద్వారా దరఖాస్తు చేయువలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాను.

భన్వర్‌లాల్,
ప్రధాన ఎన్నికల అధికారి,
ఆంధ్రప్రదేశ్